విశ్వభారతి ఆంగ్లమాధ్యమ పాఠశాల - గుడివాడ

తరగతి : 10వ OBJECTIVE ASSIGNMENT విషయం : తెలుగు వ్యాకరణములు

**WORK SHEET - 1**

........................................................................................................................................

**పాఠ్యాంశములు : మాతృభావన, అమరావతి, జానపదుని జాబు , వెన్నెల , శతక మధురిమ**

**I. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణం) (12 మార్కులు)**

**1. ఈ క్రింది పరిచిత ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి.** **12×1 = 12**

1. నేడు మన రైతులు **మిక్కుటమైన** ఈతి బాధలకు లోనవుతున్నారు. - గీతగీసిన పదానికి అర్థం రాయండి.
2. మనదేశ **మర్మమును** విదేశ గూఢచారులకు ఎన్నడూ తెలుపరాదు. - గీతగీసిన పదానికి అర్థం రాయండి.
3. గంగానదీ స్నానంలో మా శరీరం **పునీతం** అయ్యింది. - గీతగీసిన పదానికి అర్థం రాయండి.
4. పతిని సేవించుటయే వ్రతంగా కలిగినది అనే వ్యుత్పత్త్యర్థాన్ని తెలిపే పదాన్ని రాయండి.
5. దశరథుని యొక్క కుమారుడు - అనే వ్యుత్పత్త్యర్థాన్ని తెలిపే పదాన్ని రాయండి.
6. మంగళప్రదుడు - అనే వ్యుత్పత్త్యర్థాన్ని తెలిపే పదాన్ని రాయండి.
7. నీ **ఆజ్ఞను** పాటించేవారు లేరు. - గీతగీసిన పదానికి పర్యాయపదాలు రాయండి.
8. రవికి **సందేహాలు** ఎక్కువగా వస్తున్నాయి. - గీతగీసిన పదానికి పర్యాయపదాలు రాయండి.
9. జాలరులు వేటకు **పయోనిధి**కి వెళ్ళారు. - గీతగీసిన పదానికి పర్యాయపదాలు రాయండి.
10. వెన్నెల **వెల్లి**లో తేలియాడాము. - గీతగీసిన పదానికి నానార్థాలు రాయండి.
11. భగవంతుని **చరణము**లే మానవులకు శరణ్యాలు. - గీతగీసిన పదానికి నానార్థాలు రాయండి.
12. **రాజు** కువలయానందకరుడు. - గీతగీసిన పదానికి నానార్థాలు రాయండి.

**II. ఈ క్రింది పద్యాన్ని చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1= 5**

విద్యచే భూషితుండయి వెలయుచున్న

దొడరి వర్జింపనగు జుమీ దుర్జనుండు

చారు మాణిక్య భూషిత శస్త మస్త

కంబయిన పన్నగము భయంకరము గాదె.

**ప్రశ్నలు :**

అ) చదువుకున్నప్పటికీ విడువదగినవాడు ఎవరు?

ఆ) ఎటువంటి పాము భయంకరమైనది?

ఇ) ఈ పద్యంలోని దుర్జనుడు దేనితో పోల్చబడ్డాడు?

ఈ) ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

ఉ) పన్నగము పదానికి పర్యాయపదాలు రాయండి.

**III. ఈ క్రింది రామాయణ వాక్యాలను చదివి కాండల పేర్లు రాయండి.** **5×1= 5**

అ) పరోపకార పుణ్యం ఊరికే పోతుందా ? అందరూ ఆనందించారు.

ఆ) ప్రయాణం సాగుతున్నది 'మలద' 'కరూశ' అనే జనపదాలకు చేరుకున్నారు.

ఇ) శ్రీరాముడి ఆదేశం మేరకు లక్ష్మణుడు విభీషణుణ్ణి లంకారాజుగా పట్టాభిషిక్తుణ్ణి చేశాడు.

ఈ) ఒక మహాకార్య సాధనలో ఎవరివంతు వారు సహకారమందించాల్సిందే

ఉ) వేకువజామయింది. వేదఘోషలు వినబడుతున్నాయి.